रजिस्ट्री सं डी—२२१
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య డి—221

मूल्य रु 5.00 पैसे
[Price Rs. 5.00 Paise.
మూల్యము : రూ. 5.00 పైసలు

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | |
|---|---|---|---|---|
| सं १ | नई दिल्ली | सोमवार | ११ अक्टुबर/ १५ बाद्रपद | संण्ड १७ |
| No. 1 | New Delhi | Monday | 11 October, 2010/15 Badrapad | Vol. 17 |
| సంఖ్య 1 | న్యూఢిల్లీ | సోమవారము | 11 అక్టోబర్, 2010/15 భాద్రపద | సంపుటము 17 |

## MINISTRY OF LAW AND JUSTICE
## (LEGISLATIVE DEPARTMENT)

New Delhi, 7th June, 2010/Chaitra, 1932 Vikruthi.

The Translation in Telugu of the following Acts namely:-

(1) The Anti-Apartheid (United Nations Convention) Act, 1981 [Act No. 48 of 1981] (2) The Anti-Hijacking Act, 1982 [Act No. 65 of 1982] (3) The Protection of Human Rights Act, 1993 [Act No. 10 of 1994] (4) The Coastal Aquaculture Authority Act, 2005 [Act No. 24 of 2005] (5) The Protection of Women from Domestic Violence Act, 2005 [Act No. 43 of 2005] and (6) The Scheduled Tribes and Other Traditional Forest Dwellers (Recognition of Forest Rights) Act, 2006 [Act No. 2 of 2007] are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Texts thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

F-1

## శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ

## (శాసన నిర్మాణ విభాగము)

ఈ క్రింది చట్టములు, అనగా,

(1) వర్ణ వివక్ష వ్యతిరేక (ఐక్య రాజ్యసమితి ఒడంబడిక) చట్టము, 1981(1981లోని 48వ చట్టము) (2) విమాన అపహరణ వ్యతిరేక చట్టము, 1982 (1982లోని 65వ చట్టము) (3) మానవ హక్కుల రక్షణ చట్టము, 1993 (1994లోని 10వ చట్టము) (4) సముద్ర తీర నీటి ప్రాణుల పెంపకపు ప్రాధికార చట్టము, 2005 (2005లోని 24వ చట్టము) (5) గృహహింస నుండి మహిళల రక్షణ చట్టము, 2005 (2005లోని 43వ చట్టము) మరియు (6) అనుసూచిత జనజాతుల మరియు ఇతర పరంపరానుగత అటవీ నివాసితుల (అటవీ హక్కుల గుర్తింపు) చట్టము, 2006 (2007లోని 2వ చట్టము)ల యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఆ చట్టములకు గల ఈ అనువాదములను ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# అనుసూచిత జనజాతుల మరియు ఇతర పరంపరానుగత అటవీ నివాసితుల (అటవీ హక్కుల గుర్తింపు) చట్టము, 2006.

## (2007లోని 2వది)

[తేదీ. 29 డిసెంబరు, 2006.]

అనుసూచిత జన జాతులు మరియు ఇతర పరంపరానుగత అటవీ నివాసితులు తరతరాలుగా అడవులలో నివసిస్తున్నప్పటికీ, వారిహక్కులు ఎక్కడా రికార్డు చేయబడకుండా వున్నందుననూ వారికి అటవీ హక్కులు ఇచ్చుటకు మరియు అటవీ భూములలో వారి ఆక్రమణ హక్కులను గుర్తించి, వారికే వాటిని నిహితం చేయడానికి మరియు అట్లు నిహితం చేయబడిన అటవీ హక్కులను ఆ అటవీ భూముల విషయములో కూడ గుర్తించి, వారి యందే నిహితం చేయుటకు అవసరమైన సాక్ష్యాధారాలను నమోదు చేయుటకుగాను, నియమిత విధానం సమకూర్చుటకైన చట్టము.

అడవులలో నివసిస్తున్న అనుసూచిత జనజాతులు మరియు ఇతర పరంపరానుగత అటవీ నివాసితులకున్న గుర్తించబడిన హక్కులలో, దీర్ఘకాలిక ఉపయోగము, జీవవైవిధ్య సంరక్షణ మరియు జీవపర్యావరణ సమతౌల్యం బాధ్యతలు అధికారాలు చేరివున్నందునను తద్వారా అడవుల్లో నివసిస్తున్న అనుసూచిత జనజాతుల మరియు ఇతర పరంపరానుగత అటవీ నివాసితుల జీవనోపాధి, ఆహార భద్రతను కాపాడుతూనే అటవీ ప్రాంతాల సంరక్షణను బలోపేతం చేయు అవసరం ఉన్నందుననూ;

వలసపాలన కాలములోనే కాకుండ, స్వతంత్ర భారతదేశములో కూడా రాజ్య సంరక్షిత అడవులను స్థిరపరచడంలో వారి పూర్వీకుల భూములపై వారి నివాస ప్రాంతములపై వారికి గల అటవీ హక్కులను చాలినంతగా గుర్తించలేకపోవుట వలన, అటవీ జీవ పర్యావరణ వ్యవస్థ నిరంతరంగా కొనసాగుటకు, కీలకంగావున్న అడవులలో నివసించు అనుసూచిత జనజాతులకు మరియు ఇతర పరంపరానుగత అటవీ నివాసితులకు, తరతరాలుగా అన్యాయం జరిగినందువలననూ;

అభివృద్ధి పేరిట ప్రభుత్వం జోక్యం చేసుకొనిన కారణంగా, బలవంతముగా నివాసములను వేరేచోట తిరిగి ఏర్పరచుకోవలసి వున్న వారితో సహా, అడవులలో నివసిస్తున్న అనుసూచిత జనజాతులు మరియు ఇతర పరంపరానుగత అటవీనివాసితులు దీర్ఘకాలంగా కోరుతున్న అటవీస్వామ్యం మరియు ప్రవేశ హక్కులను వారికి ఈయవలసిన అవసరం ఏర్పడినందువలననూ;

భారత గణ రాజ్యము యొక్క యాభైఏడవ సంవత్సరములో పార్లమెంటు ఈ క్రింది శాసనము చేసినది:-



F-20

## అధ్యాయము - 1

## ప్రారంభిక

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును అనుసూచిత జనజాతుల మరియు ఇతర పరంపరానుగత అటవీ నివాసితుల (అటవీ హక్కుల గుర్తింపు)చట్టము, 2006 అని పేర్కొన వచ్చును.

(2) ఇది జమ్ము, కాశ్మీరు రాజ్యము మినహా యావద్భారత దేశమునకు విస్తరించును.

(3) ఇది కేంద్ర ప్రభుత్వము, అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

నిర్వచనములు.

2. ఈ చట్టములో సందర్భగత వైరుధ్యమేదేని ఉన్ననే తప్ప,-

(ఎ) "సమాజపు అటవీవనరు" అనగా పరంపరానుగత లేదా ఆచారానుగతమైన గ్రామ సరిహద్దుల లోపలగల ఆచారానుగతముగా సమిష్టిగా కలిగివున్న అటవీభూమి లేదా పశుపోషణ సమాజాల విషయములో లేక కాలానుగుణంగా వాడబడు పచ్చిక బయిళ్లు అని అర్థము మరియు ఇందులో పరంపరానుగతంగా సమాజమునకు అందుబాటునందున్న అభయారణ్యములు, జాతీయ పార్కుల వంటి రిజర్వు అడవులు, రక్షిత అడవులు మరియు రక్షిత ప్రాంతములు చేరియుండును.

(బి) "ఆపదలోపడిన వన్యప్రాణుల నివాస స్థానము" అనగా నిపుణుల కమిటీ బహిరంగ సంప్రదింపులు నిర్వహించిన తరువాత కేంద్ర ప్రభుత్వములోని పర్యావరణం, అడవుల మంత్రిత్వ శాఖచే నిర్ణయించబడి అధిసూచించబడిన విధముగా వన్యప్రాణుల సంరక్షణ నిమిత్తము ప్రవేశించుటకు వీలుకానివిగా ఉంచుటకు కోరబడినట్టి ప్రాంతములుగా శాస్త్రీయ, లక్ష్యనిర్ణయ ప్రమాణాలనుబట్టి కేసువారిగా నిర్ధిష్టముగాను, స్పష్టముగాను నెలకొల్పబడిన జాతీయపార్కులు మరియు అభయారణ్యముల ప్రాంతములు అని అర్థము. ఈ నిపుణుల కమిటీలో 4వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదములు (1) మరియు (2) నుండి ఉత్పన్నమైన ప్రక్రియాపరమైన ఆవశ్యకతలకు అనుగుణంగా అట్టి ప్రాంతములను నిర్ణయించుటలో ప్రభుత్వముచే నియమించబడిన స్థానికులలో నుండి ఇద్దరు మరియు జనజాతుల వ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు చేరియుందురు.

(సి) "అడవిలో నివసించు అనుసూచిత జనజాతులు" అనగా ప్రధానముగా అడవులలో నివసించుచూ తన జీవనోపాధి అవసరముల నిమిత్తము అడవులు లేక అటవీ భూములపై ఆధారపడిన అనుసూచిత జనజాతి సభ్యులు లేక సమాజములు మరియు ఈ పదపరిధిలో అనుసూచిత జనజాతుల పశు పోషణ సమాజములు చేరియుండును.

(డి) "అటవీ భూమి" అనగా ఏదేని ప్రాంతము లోపలికివచ్చు ఏదేని భూమి మరియు ఇందులో వర్గీకరించని అడవులు, ప్రస్తుతము ఉన్న లేక అడవులుగా భావించబడిన హద్దులు నిర్ణయించని అడవులు, సంరక్షిత అడవులు, రిజర్వు అడవులు, అభయారణ్యములు మరియు జాతీయ పార్కులు చేరియుండును.

(ఇ) "అటవీ హక్కులు" అనగా 3వ పరిచ్ఛేదములో పేర్కొనిన అటవీ హక్కులు అని అర్థము.

(ఎఫ్) "అటవీ గ్రామాలు" అనగా అటవీ కార్యకలాపముల కొరకు ఏదేని రాజ్య ప్రభుత్వము యొక్క అటవీ విభాగముచే అడవుల లోపల నెలకొల్పబడిన లేక అటవీ ప్రత్యేకింపు ప్రక్రియ ద్వారా అటవీ గ్రామాలుగా మార్పిడిచేయబడిన గ్రామాలు అని అర్థము మరియు ఈ పద పరిధిలో ఏ పేరుతో పిలువబడినప్పటికిని సదరు గ్రామములలో అటవీ సెటిల్ మెంటు గ్రామాలు స్థిరమైన హక్కుగా క్లెయిము చేయు భూకమతములు, అన్ని రకముల టౌంగ్యా సెటిల్‌మెంట్లు చేరియుండును మరియు ఇందులో వ్యవసాయ భూములు మరియు ప్రభుత్వముచే అనుమతించబడిన ఇతర ఉపయోగము కొరకైన భూములు చేరియుండును.

(జి) "గ్రామ సభ" అనగా గ్రామములోని వయోజన సభ్యులందరితో కూడిన గ్రామసభ మరియు పంచాయితీలు లేని రాజ్యముల విషయములో పాదాస్, తోలాస్ మరియు ఇతర పరంపరానుగత గ్రామ సంస్థలు మరియు మహిళలు పూర్తిగా మరియు నిర్బంధము లేకుండా పాల్గొను ఎన్నిక కాబడిన గ్రామ కమిటీలు అని అర్థము.

(హెచ్) "నివాస స్థానము" అను పద పరిధిలో ఆచారబద్ధమైన నివాస స్థానములతో కూడిన ప్రాంతము మరియు రిజర్వు అడవులు మరియు రక్షిత అడవులలోని ఆదిమ జనజాతుల తెగలు మరియు వ్యవసాయ పూర్వ సమాజములు మరియు అడవిలో నివసించు ఇతర అనుసూచిత జనజాతులకు చెందిన ఇతర నివాసస్థానము చేరియుండును.

(ఐ) "చిన్న తరహా అటవీ ఉత్పత్తి" అను పదపరిధిలో వెదురు, చిన్న చిన్న పొదలు, కట్టెలు, ఫిలకలు, బెత్తము, టస్సర్, పట్టు పురుగుకాయలు, తేనె, మైనం, లక్క, టెండు లేక కెండుఆకులు, ఔషధ మొక్కలు మరియు మూలికలు, వేర్లు, దుంపలు మరియు అటువంటి మొక్క మూలమైన కలపేతర అటవీ ఉత్పత్తులన్నియు చేరియుండును.

(జె) "నోడల్ ఏజెన్సీ" అనగా 11వ పరిచ్ఛేదములో నిర్దిష్టపరచబడిన నోడల్ ఏజెన్సీ అని అర్థము;

(కె) "అధిసూచన" అనగా అధికారిక రాజపత్రములో ప్రచురించబడిన అధిసూచన అని అర్థము;

(ఎల్) "విహిత" అనగా ఈ చట్టముక్రింద చేయబడిన నియమముల ద్వారా విహితపరచబడిన అని అర్థము;

(ఎమ్) "అనుసూచిత ప్రాంతములు" అనగా సంవిధానములోని 244వ అనుచ్ఛేదము యొక్క ఖండము (1)లో పేర్కొనిన అనుసూచిత ప్రాంతములు అని అర్థము;

2003లో 18వ చట్టము.

(ఎన్) "దీర్ఘకాలిక ఉపయోగము" అను పద బంధము జీవ సంబంధ వైవిధ్య చట్టము, 2002లోని 2వ ఖండము (ఒ)లో దానికి ఈయబడిన అర్థమునే కలిగియుండును.

(ఒ) "ఇతర పరంపరానుగత అటవీ నివాసితులు" అనగా ప్రధానముగా డిసెంబరు 13, 2005కు పూర్వము కనీసము మూడుతరాలపాటు నివసించుచూ ప్రధానముగా తమజీవనోపాధి అవసరముల నిమిత్తము అడవి లేక అటవీ భూములపై ఆధారపడిన సభ్యుడు లేక సమాజము అని అర్థము.

<u>విశదీకరణ</u>:- ఈ ఖండపు ప్రయోజనము నిమిత్తము, "తరము" అనగా ఇరవైఐదు సంవత్సరములతో కూడిన కాలావధి అని అర్థము.

1996లో 40వ చట్టము.

(పి) గ్రామము అనగా:-

(i) పంచాయితీల (అనుసూచిత ప్రాంతములకు విస్తరణ) చట్టము, 1996 యొక్క నిబంధనలలోని 4వ పరిచ్ఛేదపు ఖండము (బి)లో పేర్కొనిన గ్రామము; లేక

(ii) పంచాయితీలకు సంబంధించి ఏదేని రాజ్య శాసనములో గ్రామముగా పేర్కొనిన అనుసూచిత ప్రాంతము కానట్టి ఏదేని ప్రాంతము; లేక

(iii) గ్రామముగా అధిసూచించబడినవైనను లేక అధిసూచించబడనివైనను అటవీ గ్రామములు, పురాతన నివాసస్థానములు లేక సెటిల్ మెంట్లు మరియు సర్వే చేయబడని గ్రామములు; లేక

(iv) పంచాయితీలు లేని రాజ్యముల విషయములో ఏ పేరుతో పిలువబడినను పరంపరానుగత గ్రామము;

1972లో 53వ చట్టము.

(క్యు) "వన్యప్రాణి" అనగా వన్యప్రాణి (సంరక్షణ) చట్టము, 1972 యొక్క (i) నుండి (iv) వరకు గల అనుసూచిలలో నిర్దిష్టపరచిన ఏవేని అడవులలో నివసించు స్వభావము గల ప్రాణి జాతి అని అర్థము.

## అధ్యాయము - 2

## అటవీ హక్కులు

అడవిలో నివసించు అనుసూచిత జన జాతుల మరియు ఇతర పరంపరానుగత అటవీ నివాసితుల యొక్క అటవీ హక్కులు.

3.(1) ఈ చట్టపు ప్రయోజనముల నిమిత్తము, వ్యక్తిగతంగా లేక సమాజం ద్వారా లేక రెండింటి ద్వారా ఆర్జించిన ఈ క్రింది హక్కులు అడవులలో నివసించు అనుసూచిత జనజాతులు మరియు ఇతర పరంపరానుగత అడవిలో నివసించువారి అన్ని అటవీ భూముల మీద అటవీ హక్కులైయుండును, అవేవనగా:-

(ఎ) అడవిలో నివసించు అనుసూచిత జనజాతులకు లేక ఇతర పరంపరానుగత అటవీ నివాసితులకు చెందిన సభ్యుడు లేదా సభ్యుల నివాసస్థానముగాను లేదా జీవనోపాధి కొరకై స్వీయ వ్యవసాయము కొరకు వ్యక్తిగతంగా లేక ఉమ్మడి స్వాధీనము క్రింద అటవీ భూమిని కలిగి ఉండుటకు మరియు దానిలో నివసించుటకైన హక్కు;

(బి) ఇంతకు పూర్వము వున్న సంస్థాన రాజ్యములు, జమీందారీలు లేక అట్టి మధ్యకాలీన పరిపాలనలో ఉపయోగించబడిన మరియు ఏ పేరుతో పిలువ-బడిననూ వాటితోసహా ఉపయోగించబడిన "నిస్తార్" వంటి సామాజిక హక్కులు;

(సి) గ్రామ సరిహద్దుల బయట లేక లోపల పరంపరానుగతంగా సేకరించవలసి యున్న చిన్నతరహా అటవీ ఉత్పత్తుల సేకరణకై ప్రవేశించుట, ఉపయోగము లేక వ్యయనము కొరకు యాజమాన్యపు హక్కు;

(డి) ఇతర వాడకపు, సామాజిక హక్కులు లేదా సంచార సమాజాలు,లేదా పశు పోషణ సమాజాలు (స్థిరముగాగాని, సంచారంచేయుచుగాని ఉండెడి) జలచరాలను పట్టుకొనుట, అటవీ భూములలో తమ పశువులనుమేపుట, పరంపరానుగతముగా ఆయారుతువులలో లభించే ఫలసాయము పొందుట వంటి హక్కులు;

(ఇ) ఆదిమ జనజాతుల సమూహములు వ్యవసాయపూర్వ సమాజముల నివాసము మరియు నివాస స్థానముల హక్కులతో కూడిన సామాజిక హక్కులతో సహా హక్కులు;

(ఎఫ్) క్లెయిములు వివాదస్పదమైన ఏదేని రాజ్యములో ఏ పేరుతో కలిగివున్న దై-నను వివాద భూములతో లేక వాటిపై హక్కులు;

(జి) అటవీ భూముల హక్కులపై ఏదేని స్థానిక ప్రాధికారము లేక ఏదేని రాజ్య ప్రభుత్వముచే జారీచేయబడిన పట్టాలు లేక లీజులు లేక గ్రాంటుల యొక్క మార్పిడులకు సంబంధించిన హక్కులు;

(హెచ్) అన్ని అటవీ గ్రామాలను, పూర్వ నివాస స్థానములు, సర్వే చేయబడని గ్రామములు మరియు అడవులలోని ఇతరగ్రామములు రికార్డుచేయబడిన, అధిసూచింపబడినను, లేకున్నను రెవిన్యూ గ్రామములుగా మార్పు చేయుటకు మరియు సెటిల్ మెంటు చేయుటకు గల హక్కులు;

(ఐ) దీర్ఘకాలిక ఉపయోగము కొరకు పరంపరానుగతముగా కాపాడుకొంటూ, సంరక్షించుకొంటూ వస్తున్న ఏవేని సామాజిక అటవీ వనరులను కాపాడుటకు, తిరిగి ఉత్పత్తి చేయుటకు లేక సంరక్షించుటకు లేక నిర్వహించుటకు హక్కు;

(జె) ఏదేని రాజ్య శాసనము లేక ఏదేని స్వయం ప్రతిపత్తి గలిగిన జిల్లాకౌన్సిలు లేక స్వయం ప్రతిపత్తి గలిగిన ప్రాంతీయ కౌన్సిలు యొక్క శాసనము క్రింద పరంపరానుగత హక్కులు లేక ఏదేని సంబంధిత జనజాతుల యొక్క హక్కులుగా గుర్తించబడిన హక్కులు;

(కె) జీవసంబంధ వైవిధ్యమును మరియు మేధోపరమైన సంపత్తులపై సామాజిక హక్కు మరియు జీవ సంబంధ వైవిధ్యమునకు సంబంధించిన పరంపరాగత నైపుణ్యమును మరియు సాంస్కృతిక వైవిధ్యమును పొందుటకు గల హక్కు;

(ఎల్) పై ఖండములు (ఎ) నుండి (కె)లలో పేర్కొనబడినవి కానట్టి, సందర్భా-నుసారంగా అడవులలో నివసించు అనుసూచిత జనజాతులు లేక ఇతర పరంపరానుగత అటవీ నివాసితులు వాడుకగా అనుభవిస్తున్న అయితే ఏవేని వన్యప్రాణి జాతులను వేటాడుట లేదా వలపన్ని పట్టుకొనుట లేదా దాని శరీరము నుండి ఏదేని భాగమును వెలికితీయుట వంటి పరంపతానుగత హక్కు మినహా, ఏదేని ఇతర పరంపరానుగత హక్కు;

(ఎమ్) అనుసూచిత జనజాతులు మరియు ఇతర పరంపరానుగత అటవీ నివాసితులు అసంబద్ధంగా తొలగించబడిన విషయంలో లేదా 2005 డిసెంబరు 13వ తేదీకి పూర్వము పునరావాసము కొరకు వారికి న్యాయమైన హక్కును లేకుండా చేయుచూ ఏ విధమైనట్టి అటవీ భూమినుండైనను తొలగించినపుడు అటువంటి ప్రత్యామ్నాయ భూమితో సహా తిరిగి పునరావాసమును పొందు హక్కు.

1980లోని 69వ చట్టము.

(2) అటవీ (సంరక్షణ) చట్టము,1980లో ఏమున్నప్పటికిని, ప్రతి హెక్టారుకు డెబ్బది అయిదుకు మించకుండా వృక్షములను తొలగించుటకు లోబడి అటవీ భూమిని, ప్రభుత్వము ద్వారా ఈ క్రింది సదుపాయములు కల్పించు ప్రయోజనములకై మళ్లించుటకు, కేంద్ర ప్రభుత్వము ఏర్పాటు చేయవలెను. అవి ఏమనగా:-

(ఎ) పాఠశాలలు;

(బి) ఔషధశాల లేక ఆసుపత్రి;

(సి) అంగన్ వాడీలు;

(డి) చౌకధరల దుకాణములు;

(ఇ) విద్యుచ్ఛక్తి మరియు తంతి వార్తల మార్గాలు;

(ఎఫ్) చెరువులు మరియు ఇతర చిన్న నీటి మడుగులు;

(జి) త్రాగునీటి సరఫరా మరియు నీటిపైపు లైనులు;

(హెచ్) నీరు లేదా వర్షపు నీటిని నిల్వచేసే నిర్మాణాలు;

(ఐ) చిన్న నీటి పారుదల కాలువలు;

(జె) సాంప్రదాయేతర ఇంధన వనరు;

(కె) నిపుణత పెంపు లేదా వృత్తి సంబంధ శిక్షణా కేంద్రాలు;

(ఎల్) రోడ్లు; మరియు

(ఎమ్) సామాజిక కేంద్రాలు;

అయితే అటవీ భూమి యొక్క అట్టి మళ్లింపును ఈ క్రింది విషయములలో,-

(i) ఈ ఉప-పరిచ్ఛేదములో తెలిపిన ప్రయోజనముల కొరకు మళ్లించబడు అటవీభూమి ప్రతికేసులో ఒకహెక్టారు విస్తీర్ణము కంటె తక్కువ ఉన్నప్పుడు; మరియు

(ii) అట్టి అభివృద్ధి పథకములు దాని గ్రామసభచే సిఫారసు చేయబడవలెనను షరతుకు లోబడియున్నపుడు మాత్రమే అనుమతించవలెను.

## అధ్యాయము - 3

## అటవీ హక్కులు మరియు దాని సంబంధిత విషయాలను గుర్తించుట, తిరిగి నెలకొల్పుట మరియు వారికి నిహితపరచుట.

అడవిలో నివసించుచున్న అనుసూచిత జన జాతుల మరియు ఇతర పరంపరాను గత అటవీ నివాసితుల యొక్క అటవీ హక్కులను గుర్తించుట మరియు ఆ హక్కులను వారికి నిహితపరచుట..

4.(1) తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనములో ఏమున్నప్పటికినీ మరియు ఈ చట్టపు నిబంధనలకు లోబడి, కేంద్ర ప్రభుత్వము ఇందుమూలముగా,-

(ఎ) 3వ పరిచ్ఛేదములో పేర్కొనబడిన అన్ని అటవీ హక్కులకు సంబంధించి, రాజ్యములలో లేక రాజ్యములలోని అనుసూచిత జనజాతులు నివసించు ప్రాంతములుగా ప్రకటించబడిన అటవీప్రాంతములలో నివసించుచున్న అనుసూచిత జనజాతులను;

(బి) 3వ పరిచ్ఛేదములో పేర్కొనబడిన అన్ని అటవీ హక్కులకు సంబంధించి ఇతర పరంపరానుగత అటవీ నివాసితులను

గుర్తించి వారిలో అటవీ హక్కులను నిహితపరచుచున్నది.

(2) ఆపదలోపడిన వన్యప్రాణుల నివాసస్థానమైన అభయారణ్యములు మరియు జాతీయ పార్కుల అంతర్భాగ ప్రాంతాలలో ఈ చట్టము క్రింద గుర్తించబడిన అటవీ హక్కులను తదనంతరం మార్చవచ్చును లేక పునరావాసము కల్పించవచ్చును, అయితే ఈ క్రింద పేర్కొనిన అన్ని షరతులను నెరవేర్చిననేతప్ప వన్యప్రాణి సంరక్షణకు భంగము కాని ప్రాంతములను ఏర్పాటుచేయుట కొరకు అటవీ హక్కుదారులను లేక వారికి గల

హక్కులను ఏవిధంగాను భంగపరచరాదు లేక పునరావాసము కల్పించరాదు, అవేవనగా,-

(ఎ) 6వ పరిచ్ఛేదములో నిర్ధిష్టపరచినవిధంగా హక్కులను గుర్తించుట మరియు నిహితము చేయుట పర్యాలోచన క్రింద ఉన్న అన్నిప్రాంతాలలో పూర్తి చేయవలసిన యెడల;

1972లో 53వ చట్టము.

(బి) వన్యప్రాణి (రక్షణ) చట్టము, 1972 క్రింద రాజ్యప్రభుత్వమునకు సంబంధించిన ఏజెన్సీలచే తమ అధికారములను వినియోగించునపుడు హక్కుదారుల ఉనికి మరియు వారిచర్యల యొక్క ప్రభావము వన్యప్రాణుల స్థిరనివాసము మరియు వాటి మనుగడకు నష్టము మరియు బెదిరింపు కలుగజేయునని నిరూపించబడిన యెడల;

(సి) సహజీవనము వంటి తగిన ఇతర యుక్తమైన ఎంపికలు లభ్యమగుటలేదని రాజ్యప్రభుత్వము నిశ్చయించిన యెడల;

(డి) కేంద్ర ప్రభుత్వ పథకము క్రింద మరియు సంబంధిత శాసనముల క్రింద బాధితవ్యక్తులకు మరియు సమాజానికి సురక్షితమైన జీవనోపాధిని ఏర్పరచు పునరావాస లేక ప్రత్యామ్నాయ ప్యాకేజీలను తయారుచేసి వాటిని వారికి తెలియజేసిన మరియు వారి అవసరాలను నెరవేర్చిన యెడల;

(ఇ) ప్రతిపాదించిన పునరావాస లేక ప్రత్యామ్నాయ ప్యాకేజీల సమాచారమును గ్రామసభలకు స్వేచ్ఛగా తెలియజేసి వారి పూర్తి అంగీకారమును వ్రాతమూలకముగా తీసుకొనియున్న యెడల;

(ఎఫ్) వాగ్దానము చేయబడిన ప్యాకేజీలను అనుసరించి పునరావాస ప్రాంతములలో భూమి కేటాయింపు మరియు సదుపాయములను కలుగజేయనంత వరకు పునరావాసమును చేపట్టరాదు:

అయితే ఆపదలోపడిన వన్యప్రాణుల నివాసస్థానము నుండి వన్యప్రాణి సంరక్షణార్థము అట్లు పునర్ కేటాయించబడిన హక్కుదారులను తరువాత రాజ్య ప్రభుత్వము లేక కేంద్రప్రభుత్వము లేక ఏదేని ఇతర సంస్థల ప్రయోజనముల కొరకు వారిని మళ్లించరాదు.

(3) ఏదేని రాజ్య లేదా సంఘ రాజ్య క్షేత్రములకు సంబంధించి అడవిలో నివసించుచున్న అనుసూచిత జన జాతులకు మరియు ఇతర పరంపరానుగత అటవీ నివాసితులకు అటవీ భూమి విషయములోగల అటవీ హక్కులను మరియు నివాసస్థానమును గుర్తించి నిహితపరచుట అట్టి అనుసూచిత జనజాతులు లేదా జనజాతులకు చెందిన సమాజములు లేదా ఇతర పరంపరానుగత అటవీ నివాసితుల అటవీ భూమిని 2005 డిసెంబరు 13వ తేదీకి ముందే ఆక్రమించి ఉండాలన్న షరతుకు లోబడియుండవలెను.

(4) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ఒసగబడిన హక్కు వారసత్వమైనదిగా ఉండవలెను అది అన్యాంక్రాంతము లేదా బదిలీ చేయదగినదిగాను ఉండరాదు మరియు వివాహమయిన వ్యక్తుల విషయములో భార్యాభర్తల ఇరువురి పేరుతో ఉమ్మడిగా మరియు ఒకే సభ్యుడు వున్న కుటుంబ విషయంలో ఆ కుటుంబ పెద్దపేరు మీద రిజిష్టరు చేయబడవలెను. ప్రత్యక్ష వారసుడు లేనపుడు వారసత్వపు హక్కు తరువాత వచ్చు బంధువులకు చెందును.

(5) అన్యథా నిబంధించబడిననే తప్ప, అడవిలో నివసించుచున్న అనుసూచిత జనజాతికి చెందిన లేక ఇతరపరంపరానుగత అటవీనివాసితులకు చెందిన ఏ వ్యక్తినిగాని అతని ఆక్రమణలోని అటవీ భూమి నుండి గుర్తింపు మరియు సరిచూచు ప్రక్రియ ముగియునంత వరకు ఖాళీ చేయించరాదు లేదా తొలగించరాదు.

(6) ఉప-పరిచ్ఛేదము (1) ద్వారా అటవీ హక్కులు గుర్తించబడి మరియు నిహితము చేయబడిన యెడల 3వ పరిచ్ఛేదము యొక్క(1)వ ఉప-పరిచ్ఛేదపు ఖండము (ఎ)లో తెలిపిన భూమి విషయములో, ఈ చట్టపు ప్రారంభపు తేదీనాటికి అట్టి భూమి ఆవ్యక్తి లేదా కుటుంబ లేదా సమాజ ఆక్రమణ క్రింద ఉండవలెను, అది వాస్తవ ఆక్రమణ క్రింద వున్న ప్రాంతమునకే పరిమితము చేయబడవలెను మరియు అది ఎటువంటి పరిస్థితులలోనూ నాలుగు హెక్టార్లకు మించరాదు.

1980లో 69వ చట్టము.

(7) ఈ చట్టములో నిర్దిష్టపరచిన వాటిలో తప్ప, అటవీ (సంరక్షణ)చట్టము, 1980 క్రింద క్లియరెన్సుతోసహా అటవీ భూమి మళ్లింపు 'నికర ప్రస్తుత విలువ' మరియు 'పరిహారంగా అడవులు పెంచాలన్న' ఆవశ్యకాలతో ఎటువంటి ఋణభారము మరియు ప్రక్రియాపరమైన ఆపేక్షితములు లేకుండా అటవీ హక్కులను ఒసగవలెను.

(8) ఈ చట్టము క్రింద గుర్తించబడి మరియు నిహితము చేయబడిన అటవీ హక్కులలో అడవిలో నివసించుచున్న అనుసూచిత జనజాతులు మరియు ఇతర పరంపరానుగత అటవీ నివాసితులు రాజ్య అభివృద్ధి ప్రమేయముల వలన భూమి పరిహారము లేకుండానే తమను వ్యవసాయము నుండి మరియు నివాసస్థలం నుండి తొలగించినారని, మరియు ఏ ప్రయోజనము కొరకు ఆ భూమిని సేకరించినారో అట్టి సేకరించిన తేదీనుండి ఐదు సంవత్సరముల లోపల ఆ ప్రయోజనము కొరకు ఉపయోగించబడలేదని నిరూపించు హక్కు కూడ చేరియుండును.

అటవీ హక్కు దారుల విధులు.

5. ఈ చట్టము క్రింద గ్రామసభ మరియు గ్రామస్థాయి సంస్థలున్న ప్రాంతాలలోని ఎవరేని అటవీ హక్కుదారులు, -

(ఎ) వన్యప్రాణి, అటవీ మరియు జీవవైవిధ్యమును పరిరక్షించుటకు;

F-22

(బి) చుట్టుప్రక్కలగల పరివాహక ప్రాంతములు, నీటి వనరులు మరియు ఇతర జీవపర్యావరణ సున్నితప్రాంతములను తగినంతగా రక్షించబడునట్లు చూచుటకు;

(సి) అడవిలో సహజ నివాసస్థానము ఏర్పరచుకున్న అనుసూచిత జనజాతుల మరియు ఇతర పరంపరానుగత అటవీ నివాసితుల సాంస్కృతిక సహజ వారసత్వములపై ఏదేని రకపు వినాశకర పద్ధతుల ప్రభావము నుండి రక్షింపబడునట్లు చూచుటకు;

(డి) సామాజిక అటవీ వనరుల అందుబాటును క్రమబద్ధీకరించుటకు మరియు వన్యప్రాణులు, అడవులు, జీవవైవిధ్యతపై వ్యతిరేక ప్రభావమును చూపు ఏదేని చర్యను ఆపుట కొరకు తీసుకొనవలసిన చర్యలను గురించి గ్రామసభ నిర్ణయములు తీసుకొనునట్లు చూచుటకు;

అధికారములు కలిగియుండురు.

## అధ్యాయము - 4

## అటవీ హక్కులను నిహితము చేయు ప్రాధికారులు మరియు ప్రక్రియ.

అడవిలో నివసించుచున్న అనుసూచిత జనజాతులకు మరియు ఇతర పరంపరానుగత అటవీ నివాసితులకు అటవీ హక్కులను నిహితము చేయు ప్రాధికారులు మరియు దాని యొక్క ప్రక్రియ.

6.(1) గ్రామ సభ ఈ చట్టము క్రింద తన అధికారితా పరిధిలోని స్థానిక హద్దులలో నివసిస్తున్న అటవీ నివాసిత అనుసూచిత జనజాతులు మరియు ఇతరపరంపరానుగత అటవీ నివాసితులకు ఈయబడు వ్యక్తిగత, లేదా సామాజిక అటవీ హక్కులు లేదా రెండింటి స్వభావమును మరియు విస్తృతిని అట్టి హక్కుల వినియోగమునకై విహితపరచుబడునట్టి రీతిలో క్లెయిములు పొందుట, ఏకీకరించుట మరియు వాటిని సరిచూచుట మరియు సిఫారసు చేసిన ప్రతి క్లెయిము చేయబడిన ప్రాంతము మ్యాపును తయారు చేసి రేఖా చిత్రమును తయారుచేయుట ద్వారా నిర్ణయించు ప్రక్రియను ప్రారంభించు ప్రాధికారిగా వుండవలెను. అటు తర్వాత గ్రామ సభ ఆ మేరకు ఒక తీర్మానమును ఆమోదించి దాని యొక్క నకలు ప్రతిని సబ్-డివిజనల్ స్థాయి కమిటీకి పంపవలెను.

(2) గ్రామసభ యొక్క తీర్మానముచే వ్యధితుడైన ఎవరేని వ్యక్తి ఉప-పరిచ్ఛేదము (3) క్రింద సంఘటితము చేయబడిన సబ్-డివిజనల్ స్థాయీ కమిటీకి దరఖాస్తును పెట్టుకోవచ్చును మరియు సబ్-డివిజనల్ స్థాయీ కమిటీ అట్టి దరఖాస్తును పర్యాలోచించి పరిష్కరించవలెను:

అయితే అట్టి ప్రతి దరఖాస్తును గ్రామసభ తీర్మానమును ఆమోదించిన తేదీ నుండి అరువది దినముల లోపు దాఖలు చేసుకోవలెను:

అంతేకాకుండా ఏదేని దరఖాస్తును అతను తన కేసును విన్నవించుకొనుటకు తగిన అవకాశము నిచ్చిననే తప్ప, వ్యధితుడైన వ్యక్తికి విరుద్ధముగా పరిష్కరించరాదు.

(3) రాజ్య ప్రభుత్వము, గ్రామ సభచే ఆమోదించబడిన తీర్మానమును పరిశీలించుటకు సబ్-డివిజనల్ స్థాయీ కమిటీని సంఘటితము చేయవలెను. మరియు అటవీ హక్కుల రికార్డును తయారుచేయవలెను మరియు అంతిమ నిర్ణయము కొరకు దానిని సబ్-డివిజనల్ అధికారి ద్వారా జిల్లా స్థాయీ కమిటీకి పంపవలెను.

(4) సబ్-డివిజనల్ స్థాయీకమిటీ నిర్ణయముచే వ్యథితుడైన ఎవరేని వ్యక్తి, ఆ సబ్-డివిజినల్ స్థాయీ కమిటీ నిర్ణయము తీసుకొన్న తేదీ నుండి అరువది దినములలోపు జిల్లాస్థాయీ కమిటీకి దరఖాస్తును పెట్టుకోవచ్చును మరియు జిల్లా స్థాయీ కమిటీ అట్టి దరఖాస్తును పర్యాలోచించి పరిష్కరించవలెను;

అయితే అట్టి దరఖాస్తు ఏదియు, సబ్-డివిజనల్ స్థాయీ కమిటీ సమక్షమున పెట్టుకొనబడి, దానిచే పర్యాలోచించబడిననే తప్ప, గ్రామసభ తీర్మానముపై జిల్లా స్థాయీ కమిటీ సమక్షమున నేరుగా పెట్టుకోరాదు.

అంతేకాకుండా, అట్టి దరఖాస్తు ఏదియు, తన కేసును విన్నవించుకొనుటకు తగిన అవకాశమును అతనికి ఇచ్చిననేతప్ప, వ్యథితుడైన వ్యక్తికి విరుద్ధముగా పరిష్కరించరాదు.

(5) రాజ్య ప్రభుత్వము, సబ్-డివిజనల్ స్థాయీ కమిటీచే తయారుచేయబడిన అటవీ హక్కుల రికార్డును పర్యాలోచించి అంతిమముగా ఆమోదించుటకు జిల్లాస్థాయీ కమిటీనొకదానిని సంఘటితము చేయవలెను.

(6) అటవీ హక్కుల రికార్డుపై జిల్లాస్థాయీ కమిటీ యొక్క నిర్ణయము అంతిమ-మైనదిగాను మరియు బద్ధమైనదిగాను ఉండును.

(7) రాజ్యప్రభుత్వము, గుర్తింపు ప్రక్రియను మరియు అటవీ హక్కులను నిహితము చేయుటను మానిటరు చేయుటకు మరియు నోడల్ ఏజెన్సీకి, ఆ ఏజెన్సీ కోరిన విధముగా అట్టి రిటర్నులు మరియు నివేదికను సమర్పించుటకు రాజ్యస్థాయీ మానిటరింగు కమిటీనొకదానిని సంఘటితము చేయవలెను.

(8) సబ్-డివిజనల్ స్థాయీ కమిటీ, జిల్లా స్థాయీ కమిటీ మరియు రాష్ట్ర స్థాయీ మానిటరింగు కమిటీ, రాజ్యప్రభుత్వము యొక్క రెవెన్యూ, అటవీ మరియు ఆదివాసి వ్యవహారముల శాఖలకు చెందిన అధికారులతో కూడియుండును. అంతేకాకుండా సంబంధిత పంచాయితీరాజ్ సంస్థల ద్వారా సముచిత స్థాయిలో నియమించబడు పంచాయితీ రాజ్ సంస్థలకు చెందిన సభ్యులు ముగ్గురు ఉందురు. వారిలో ఇద్దరు విహితపరచబడినట్లుగా అనుసూచిత జనజాతులకు చెందిన సభ్యులు మరియు వారిలో కనీసము ఒకరు మహిళయై ఉందురు.

F-23

(9) సబ్-డివిజనల్ స్థాయీ కమిటీ, జిల్లాస్థాయీ కమిటీ మరియు రాజ్యస్థాయీ మానిటరింగు కమిటీ ఏర్పాటు, కృత్యములు మరియు వారి కృత్యములను నిర్వర్తించుటలో వారిచే అనుసరించదగు ప్రక్రియ విహితపరచబడునట్లుగా ఉండవలెను.

## అధ్యాయము - 5

## అపరాధములు మరియు పెనాల్టీలు

ఈ చట్టము క్రింద సభ్యులు లేదా ప్రాధికారులు మరియు కమిటీచే చేయబడిన అపరాధములు.

7. ఎవరేని ప్రాధికారి లేదా కమిటీగాని, లేదా అట్టి ప్రాధికారి లేక కమిటీకి చెందిన అధికారి లేదా సభ్యులుగాని ఈ చట్టము యొక్క లేక అటవీ హక్కులగుర్తింపుకు సంబంధించి దాని క్రింద చేయబడిన ఏదేని నియమము యొక్క ఏ నిబంధననైనను ఉల్లంఘించినపుడు అది లేక వారు ఈ చట్టము క్రింద అపరాధము చేసినట్లు భావించబడి వారిపై చర్య తీసుకొనబడుటకు మరియు వెయ్యిరూపాయల వరకు ఉండగల జరిమానాతో శిక్షింపబడుటకు పాత్రులై ఉందురు.

అయితే ఈ ఉపపరిచ్ఛేదములో ఉన్నదేదియూ ఈ పరిచ్ఛేదములో పేర్కొనబడిన ఏదేని ప్రాధికారి లేదా కమిటీ యొక్క ఎవరైన సభ్యుడు లేదా శాఖాధిపతి లేక ఎవరేని వ్యక్తి అట్టి అపరాధము తనకు తెలియకుండానే జరిగినదని లేక అట్టి అపరాధము జరుగకుండ తీసుకొనవలసిన జాగ్రత్తలన్నింటిని తీసుకొన్నానని నిరూపించినచో అతడు ఏదేని అట్టి అపరాధమునకు పాత్రుడు కాదు.

అపరాధముల సంజ్ఞానము.

8. ఏ న్యాయస్థానంగాని, గ్రామసభ చేసిన తీర్మానమునకు సంబంధించిన వివాదములో ఏదేని అడవిలో నివసించుచున్న అనుసూచిత జనజాతి లేదా ఆ గ్రామసభ ఏదేని ఉన్నత ప్రాధికారిపై తీర్మానం ద్వారా రాజ్య స్థాయీ మానిటరింగుకమిటీకి 60 రోజులకు తక్కువకాని నోటీసును ఇచ్చి వుండి, అట్టి రాజ్య స్థాయి మానిటరింగుకమిటీ, అట్టి ప్రాధికారిపై చర్య తీసుకోకపోయుండిననే తప్ప, 7వ పరిచ్ఛేదము క్రింద అట్టి అపరాధమును సంజ్ఞానము చేయరాదు.

## అధ్యాయము - 6

## వివిధములు

ప్రాధికారముల యొక్క సభ్యులు మొదలగు వారు పబ్లిక్ సేవకులై ఉండుట. 1860లో 45వది.

9. అధ్యాయము-4లో పేర్కొనబడిన ప్రాధికారముల యొక్క ప్రతిసభ్యుడు మరియు ఈ చట్టము ద్వారా లేక ఈ చట్టము క్రింద ఒసగబడిన ఏవేని అధికారములను వినియోగించు ప్రతి ఇతర అధికారి, భారత శిక్షా స్మృతి యొక్క 21వ పరిచ్ఛేదపు అర్థము లోపల పబ్లికు సేవకుడుగా భావింపబడవలెను.

సద్భావముతో తీసుకొన్న చర్యకు రక్షణ.

10.(1) ఈ చట్టము ద్వారా లేక దాని క్రింద సద్భావముతో చేసిన లేకచేయుటకు ఉద్దేశించిన దేనికైనను, కేంద్ర ప్రభుత్వము లేక రాజ్యప్రభుత్వము యొక్క ఎవరేని అధికారి లేక ఇతర ఉద్యోగిపై ఎట్టి దావా, అభియోగము లేదా ఇతర శాసనిక చర్య ఏదియు ఉండదు.

(2) ఈ చట్టము క్రింద సద్భావముతో చేసిన లేక చేయుటకు ఉద్దేశించిన దేనికైనను, ఏదేని చెరుపు కలిగించినచో లేక కలుగుటకు అవకాశమున్నచో కేంద్ర ప్రభుత్వము లేక రాజ్య ప్రభుత్వము లేక వారి ఎవరేని అధికారులు లేక ఇతర ఉద్యోగులపై ఎట్టి దావా లేక ఇతర శాసనిక చర్య ఏదియు ఉండదు.

(3) ఈ చట్టము క్రింద సద్భావముతో చేసిన లేక చేయుటకు ఉద్దేశించిన దేనికైనను, తన ఛైర్ పర్సన్, సభ్యులు, సభ్య-కార్యదర్శి, అధికారులు మరియు ఇతర ఉద్యోగులతో సహా అధ్యాయము 4లో పేర్కొనబడిన ఏదేని ప్రాధికారముపై ఎట్టి దావా లేక శాసనిక చర్య ఉండదు.

నోడల్ ఏజెన్సీ.

11. ఈ చట్టపు నిబంధనలను అమలుపరచుట కొరకు జనజాతుల వ్యవహారములను చూచుచున్న కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వశాఖ లేదా ఎవరేని అధికారి లేదా ఈ విషయములో కేంద్ర ప్రభుత్వముచే ప్రాధికారమీయబడిన ప్రాధికారి నోడల్ ఏజెన్సీగా ఉండవలెను.

ఆదేశములు జారీ చేయుటకు కేంద్ర ప్రభుత్వ అధికారం.

12. ఈ చట్టము ద్వారా లేదా దాని క్రింద కర్తవ్యములను నిర్వహించుటలో మరియు దాని యొక్క అధికారములను వినియోగించుటలో అధ్యాయము 4లో నిర్దేశించబడినట్టి ప్రతి ప్రాధికారము, కేంద్ర ప్రభుత్వము ఎప్పటికప్పుడు వ్రాతపూర్వకంగా ఇచ్చునట్టి సాధారణ లేదా ప్రత్యేక ఆదేశములకు లోబడి ఉండవలెను.

చట్టము ఏదేని ఇతర శాసనమును న్యూనపరచకుండట. 1996లోని 40వది.

13. ఈ చట్టములో మరియు పంచాయితీల (అనుసూచిత ప్రాంతములకు విస్తరణ) చట్టము, 1996లో ఇతర విధంగా నిబంధించిననే తప్ప, ఈ చట్టపు నిబంధనలు, తత్సమ-యమున అమలునందున్న ఏదేని ఇతర శాసనపు నిబంధనలకు అదనంగా వుండునే కాని వాటిని న్యూనపరచవు.

నియమములు చేయుటకు అధికారము.

14.(1) ఈ చట్టపు నిబంధనలు అమలుచేయుటకు అధిసూచన ద్వారా మరియు పూర్వ ప్రచురణలలోని నిబంధనలకు లోబడి కేంద్రప్రభుత్వము నియమములు చేయవచ్చును.

(2) ప్రత్యేకించియు, మరియు పైన తెలిపిన అధికారము యొక్క వ్యాపకతకు భంగము లేకుండను, ఈ క్రింది ప్రయోజనములన్నింటి కొరకైనను లేక వాటిలో దేనికొరకైనను అట్టి నియమములను చేయవచ్చును, అవేవనగా:-

(ఎ) 6వ పరిచ్ఛేదములో నిర్దిష్టపరచబడిన ప్రక్రియను అమలుచేయుటకు కార్యవిధానపరమైన వివరణలు;

(బి) 6వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద అటవీహక్కుల వినియోగము కొరకు క్లెయిముల స్వీకరణ, ఏకీకరణ మరియు వాటిని సరిచూచుట మరియు సిఫారసు చేయబడిన ప్రతియొక క్లెయిము యొక్క ప్రాంతమును చూపు రేఖాచిత్రము ద్వారా ఒక మ్యాపును తయారుచేయు ప్రక్రియ మరియు ఆ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము(2) క్రింద సబ్-డివిజనులు కమిటీకి దరఖాస్తు చేయు రీతి;

(సి) 6వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (8) క్రింద సబ్-డివిజనలు స్థాయికమిటీ, జిల్లా స్థాయి కమిటీ మరియు రాజ్య స్థాయి మానిటరింగు కమిటీ యొక్క సభ్యులుగా నియమింపబడు రాజ్య ప్రభుత్వ రెవిన్యూ, అటవీ, మరియు జనజాతుల వ్యవహార విభాగాల అధికారుల స్థాయి;

(డి) సబ్-డివిజనలు స్థాయి కమిటీ, జిల్లాస్థాయి కమిటీ మరియు రాజ్యస్థాయి మానిటరింగు కమిటీల సంరచన, కృత్యములు మరియు 6వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము(9) క్రింద వారి కృత్యములను నిర్వర్తించుటలో వారు అనుసరించవలసి వున్న ప్రక్రియ;

(ఇ) విహితపరచబడిన లేదా విహితపరచబడుటకు అవసరమైన ఏదేని ఇతర విషయము.

(3) ఈ చట్టము క్రింద చేసిన ప్రతినియమమును దానిని చేసిన పిమ్మట వీలైనంత శీఘ్రంగా, పార్లమెంటు అధివేశనములోనున్న సమయమున మొత్తము ముప్పది దినముల కాలావధి పాటు దాని ప్రతియొక సదనము సమక్షమున ఉంచవలెను. ఆ కాలావధి ఒకే అధివేశనములోగాని వరుసగా వచ్చు రెండు లేక అంతకుమించి అధివేశనములలో గాని చేరియుండవచ్చును. మరియు అట్లు దానినిఉంచిన అధివేశనముగాని లేక వెనువెంటనే వచ్చు అధివేశనము ముగియుటకు పూర్వమే ఆ నియమములో ఏదేని మార్పుచేయుటకు ఉభయ సదనములు అంగీకరించినచో, లేక ఆ నియమముచేయరాదని ఉభయసదనములు అంగీకరించినచో, అటుపిమ్మట ఆ నియమము అట్లు మార్పు చేసిన రూపములో మాత్రమే ప్రభావము కలిగియుండును లేక సందర్భానుసారంగా ప్రభావరహితమైయుండును. అయినప్పటికినీ ఏదేని అట్టి మార్పుగాని రద్దుగాని అంతకు పూర్వము ఆ నియమము క్రింద చేసియుండిన దేని శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

వి.కె. భాసిన్,

కార్యదర్శి, భారత ప్రభుత్వము.